# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ వంటి ఇలా ఎన్నో పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరాయన్నారు. తెలంగాణలోని బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో తిరుగుతున్నప్పుడు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్‌చైర్మన్ బాబురావుతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున

### కొనసాగుతున్న పచారం

బిజినపల్లి, అక్టోబర్ 30 : మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు, తండాలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ప్రధానంగా వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం పని చేసిందన్నారు. మరోసారి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డిని అధికమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాగరాజు, యాదవరెడ్డి, ఖదీర్, చంద్రారెడ్డి, రామకృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

### రేపు ఆత్మీయ యువసమ్మేళనం

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 30 : జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 1వ తేదీ బుధవారం మర్రన్న ఆత్మీయ యువ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సభా అధ్యక్షుడే మర్రి జనార్దన్‌రెడ్డి, ముఖ్య అతిధిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు పాదరామ్, విశిష్ట అతిథులుగా ఎంపీ రాములు, ఎమ్మెల్సీ గొరెటి వెంకన్న, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతాకుమారి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్‌లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి రాబోయే రోజుల్లో యువతీ, యువకుల కోసం చేపట్టే భవిష్యత్తు కార్యచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. 18 ఏండ్ల నుంచి 35 ఏండ్లు నిండిన యువతీ, యువకులు మండలాలు, గ్రామాల నుంచి ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్‌రఘునాథ్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : పోలీస్ ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల తమ సమస్యలపై ఎస్పీకి వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎస్పీ స్వయంగా బాధితుల ద్వారా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. సోమవారం నాలుగు ఫిర్యాదులు అందాయి. వీటిలో భూతగాదాలకు సంబంధించిన రెండు ఫిర్యాదులు, భార్యభర్తల మధ్య గొడవకు సంబంధించి రెండు ఫిర్యాదులు అందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక

తాడూరు, అక్టోబర్ 30 : ప్రజాపరిషత్ కార్యాలయంలో 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి నిర్వహించిన ఆడిట్ రిపోర్టు చదివి విన్పించారు. 425 పనులకు వేతన రూపంలో రూ.3,29,74,014, సామగ్రి రూపంలో రూ.32,23,597 చెల్లించినట్లు, మొత్తం రూ.3,61,97,611 ఉద్యోగులు, రైతులు మిగిలిన సిబ్బంది చేసిన చిన్న చిన్న తప్పులకు పెనాల్టీలు, రికవరిల రూపంలో మొత్తం రూ.17,958 వసూలు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రాజేశ్వరి, జంగయ్య, నజీర్,పాల్గొన్నారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ

నాగర్‌ర్నూల్, అక్టోబర్ 30 : కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల నోడల్ అధికారిణి రమాదేవి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను ఆమె పరిశీలించారు. సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు ఆమె నివేదించారు. ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 42 ఫిర్యాదులు రాగా, 29 డ్రాప్ చేయగా 13 పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 1250 కాల్స్ వచ్చినట్లు, జాతీయ ఫిర్యాదుల పోర్టల్ ద్వారా 260 ఫిర్యాదులు, జిల్లా ఫిర్యాదుల కమిటీకి 35 ఫిర్యాదులు అందినట్లు ఆమె వివరించారు.

## ఎక్సైజ్‌శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : ఎన్నికల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి మద్యం, సారా, గంజాయి అక్రమ రవాణా, నిలువలు జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు కోసం జిల్లా కేంద్రంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో 9391151946 నెంబర్‌తో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అక్రమ మద్యం, గంజాయి లాంటి సమాచారాన్ని ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూమ్ ప్రజలు తెలియజేయాలని కోరారు. జిల్లాలో 160 కేసులు నమోదు చేసి, 57 లక్షల విలువైన మద్యాన్ని, 12 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 86 మందిని బైండోవర్ చేశామన్నారు.

## భర్తపై భార్య ఫిర్యాదు

తిమ్మాజిపేట,అక్టోబర్ 30 : భర్త కొట్టాడని భార్య ఫిర్యాదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎదిరేపల్లి పంచాయతీ పరిధిలోని ఎదిరేపల్లి తండాకు చెందిన సరిత-విజయ్‌లు భార్య,భర్తలు అయితే ఈ నెల 26న ఫోన్ విషయంలో భార్య,భర్త మధ్య వాగ్వివాదం జరగడంతో భార్యను కొట్టినట్లు ఎస్సై తెలిపారు.ఈ విషయమై మరునాడు భార్య తల్లితండ్రులు అడగటానికి వస్తే వారిని కొట్టినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై సోమవారం సరిత ఫిర్యాదు మేరకు ఆమె భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

తిమ్మాజిపేట, అక్టోబర్ 30 : మండలం ఆర్‌సీతండా సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. స్థానికులు వివరాల ప్రకారం జడ్చర్ల మండలం నసుర్లబాద్‌కు చెందిన లక్ష్మణ్(35) ఆర్‌సీతండాకు పనిమీద వచ్చి, రాత్రి తిరిగి సొంత గ్రామానికి వెలుతుండగా శ్రీనివాస్‌పల్లి గేట్ సమీపంలో ఎదురుగా జడ్చర్ల నుంచి వస్తున్న కారు ఢీ కొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మొదట జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా, అది తిమ్మాజిపేట పరిది కావడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమాతం నిమిత్తం జడ్చర్లకు తరలించారు. కారు బుద్దసముద్రం కాలనీదిగా పోలీసులు తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్




ఎన్నికల నిర్వహణపై సూచనలు చేస్తున్న ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : జిల్లాస్థాయి ఎన్నికల నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాలు, మానిటరింగ్ కమిటీ, స్వీప్, పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్, ట్రైనింగ్ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి నోడల్ అధికారులు చేస్తున్న పనులు, నిర్వహిస్తున్న వివరాలపై సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నోడల్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. తనిఖీ బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లాలో మద్యం అక్రమ రవాణాపై పటిష్టంగా ఉంచాలన్నారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి రూ.40లక్షలకు మించి ఖర్చు చేయరాదని ఎన్నికల సంఘం పరిమితి విధించినట్టు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి చర్యల నిమిత్తం సంబంధిత ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, నోడల్ అధికారులు నర్సింగ్‌రావు, ఉష, పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### 'సి-విజిల్' సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజల చేతిలో సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఓటరుకు ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురిచేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వొచ్చు అన్నారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరిసామన్నారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794